లోప భూయిష్ఠమైన ప్రచారంలో తీసుకు రావలసినమార్పులు

చలన చిత్రాలకు, నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు చేసే ప్రచారం మూడు దశలుగా వుంటుంది. పేపర్లు, స్టాండు. ప్రచారం మినహా యించితే - డబ్బు లిచ్చి పత్రికల్లో వేయించుకొనే అడ్వర్ టైజ్ మెంట్లలోగాని ఎగ్జిబిషన్ గళల్లో వుపయోగించే వ్రాతపోస్టర్లు, డోర్ పోస్టర్లు, కరపత్రాలు, ప్రత్యేక సందర్భాలను పురస్కరించుకొని మైక్సులో చేసే ప్రచారం. ప్రస్తుతమున్న ఈ పద్ధతులనుచాలవరకు సంస్కరించవలసి వుంది. అంతర్జాతీయంగా సినిమా టెక్నిక్ సాధించుచున్న అభివృద్ధిని, దాని రూపాలను, మంచిత్రాలలో అంతో, ఇంతో యిముడ్చుకొంటున్నా ప్రచారంలో ఇతర దేశాలలో అనుసరించే విధానాలను అనుసరించడం లేదు. పోయినవారం నినిమా అనుకూలమైన, మన దేశపరిస్థితులకు అనుగుణ్యమైన పద్ధతులు పైకి స్థితం అన్వేషించి-ఆదరించక పోవడం-కొట్టరచ్చినట్లు కనిపిస్తుంది

పత్రికల్లో అడ్వర్ టైజ్ మెంట్లు

ప్రెస్ రిజిస్ట్రార్ యిచ్చిన లెక్కలు బట్టి తెలుగు దినపత్రికల సర్క్యులేషన్ మొత్తం లక్షా అరవై వేలు, కాబట్టి క్రొత్తగా సినిమా విడుదలయ్యే దశలో మన తెలుగు చిత్రాల అడ్వర్ టైజ్ మెంటు అన్ని తెలుగు దినపత్రికల్లోనూ వేయిస్తే వాటి ప్రభావం సర్క్యులేషన్ బట్టి పరిమితమై వుంటుందిదా! అయితే సినీమా ఒక్క దినపత్రిక (త్రిక) మొగ్గుగ పాఠకులను లెక్కించినా దినపత్రికల్లో వేసే అడ్వర్ టైజ్ మెంట్ల ద్వారా కారం రిలక్షల మంది పాఠకులకు సైబడి వుండదు. కాని మనకు ప్రస్తుతమున్న అంచనాలనుబట్టి ప్రతిదినం పదిలక్షల మంది ప్రేక్షకులు సినిమాలను చూస్తున్నారు. ఇంతకు విషయం! మన రాష్ట్రంలో దయవుకొన్న కారు శాతంతో ఎగ్జిబిటరును, ఆదేశిస్తాడు ఇందులో న్యాయాన్యాయాల నిర్ణయం మనకన వసరం గాని వుపయోగిస్తున్న వ్రాతపోస్టర్లు ఎంతవరకు ప్రచారంచేసే పెడుతున్నాయని మాత్రం మనం ఆలోచించాలి. అసంఖ్యాకంగా వున్న జనసామాన్యాన్ని ఆకర్షించి ఆకట్టుకునే వ్రాతపోస్టర్ల లిచిత శాలమెంత (?) అని ప్రశ్నించుకుంటే హృదయ విదారకమైన సమాధానం లభిస్తున్నది సాయంకాలం అతికించిపోయిన పోస్టరుపైనే - రాత్రికల్లా వేరొక పోస్టర్లు యింకా థియేటరువారు. అతికించుతున్నారు. అంతేగాక, తిరిగి వుదయం కల్లా అదే పోస్టరుపై యింకొక చిత్రం పోస్టరు అతికించడం కూడా కద్దు.

ఇందుమూలంగా ఏదక్క చిత్రానికి సక్రమమైన, సమగ్రమైన ప్రచారం జరగదుకదా! డబ్బును మాత్రం గంగలో పారబోసినట్లవుతున్నది అంతేగాకుండా - అందంగా వుండాల్సిన విధి గోడలు ఖరాబుఅయి - అసహ్యం కొనుకూవుంటున్నాయి! ఈ బాధపడలేక కొందరు, "నోటీసులు అంటించరాదు"అని బోర్డులు తగిలించుకోవాల్సిన దుస్థితి కూడా పట్టింది.

కొంతమెరుగైన ప్రచార పద్ధతి

మద్రాసు లాంటి పట్టణాలలో, ఇప్పుడిప్పుడే క్రొత్త పద్ధతులను పీటి స్థానాలు ప్రత్యామ్నాయంగా అమలుజరుపుతున్నారట! ఆంధ్ర దేశం మాత్రం లోషభూయిష్ఠమైన పాతవిధానం నుండి బయటపడలేకున్నది.

కార్పొరేషన్ వారి అనుమతితో కాబోలు మద్రాసునగరంలో ఎలెక్ట్రిక్ స్తంభాలకు పెద్దలు తగిలించి, వాటికి పోస్టర్లు తగిలించడంమూలంగా ఎన్నో లాభాలు గడచినా అని చెప్పుకు చెపరకుండా వుంటున్నది. తద్వారా పోస్టర్ల లిచిత కాలం - అని చిత్రాలకు చేసిపెట్టే ప్రచారం అధికమయింది.

కార్పొరేషన్ పన్ను చెల్లించి వుపయోగించుకుంటున్నారు. కాబట్టి అక్రమంగా యింకొక పోస్టరు అతికించే అవకాశం వుండదు ఈ పద్ధతి విజయవాడలో అమలుజరుపుతున్నట్లు నిన్న పత్రికా వార్తలు మద్రాసు నగరంలో అభివృద్ధి చెందినంత మెరుగుగా కనిపించడంలేదు.

ఇందుకు కారణం - రేడియో లేదు మద్రాసునగరంలో యీ వ్యవహారమంతా జేయగా సినిమా నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లుగాని చేయరు. ఎగ్జిబిటరూ చేయరు. అడ్వర్ టైజ్ మెంటును సినిమా పై నిర్వహించే కొన్ని ప్రత్యేక సంస్థలు నిర్వహిస్తున్నాయి! ఏ చిత్రానికి గాని ఎన్ని పోస్టర్లు యీ విధంగా ప్రచారంలో పెట్టాలని, కాంట్రాక్టు కివ్వడంవరకే సినిమా వారి బాధ్యత వుంటుంది. మిగతా వ్యవహారమంతా ఎక్సిబిటర్ కంపెనీలు నిర్వహిస్తాయి! ప్రచారంలోకి వచ్చి వున్న ఈ పద్ధతులు యింకా ఆంధ్ర దేశంలో నెలకొనలేదు.

హైద్రాబాదు విషయం నాకు తెలియదు గాని, విశాఖపట్నం లాంటి పట్టణంలోనే యీ పద్ధతులు అనుసరించడం వలన ఇతర జిల్లా కేంద్రాల సంగతి ఆలోచించనే పనిలేదు. రాష్ట్రంలోని ఎ. వి. పి. కేంద్రాలలో ఎగ్జిబిటర్లు తమంతట తాముగా యీ పద్ధతి అనుసరించకపోయినా, డిస్ట్రిబ్యూటర్లు ఒక ప్లాను ప్రకారం అగ్రసైజ్ చేసి నిర్బంధం గా ఈ విధానం అమలు జరిగేట్లు చేయించితే కృతార్థులు ఎవ్వరూ అనుభవించకుండాపోయే మహాభాగ్యం అనికట్టవలేగాని, సక్రమమైన ప్రచార విధానంఅమలులోనికి తెచ్చినట్లవుతుంది అంతేగాక, పట్టణాలలోని వీధి గోడలు వీధుల దృశ్యం చిత్రావరణంగా వుండడం, మరొక ప్రక్క తక్కువ ఖర్చుతో అధిక లాభం కనిపించే అడ్వర్ టైజ్ మెంట్లు వుండనోవచ్చు.

సైకిల్ రిక్షా ప్రచారం

మద్రాసు నగరంలో సైకిల్ రిక్షాలకు బోర్డులు తగిలించి నలుమూలలా తిప్పించే విధానం అమలు జరుపుతున్నారు. చిట్టి నట్టిగుంది ఆలోచించే వారు మన మెదడు విషయాన్ని విస్తరించరాదు మద్రాసులో జరిగే ప్రచారం ఖర్చులో సగభాగంమాత్రమే ఎగ్జిబిటరుభరిస్తారు కాని మన జిల్లా కేంద్రాలలో మొత్తం ఖర్చు ఎగ్జిబిటరు భరించాల్సివుంది. సరాసరిగా వుంటాయనుకొన్న కీలకమైన ప్రదేశాల్లో గోడలకు అతికించే పోస్టర్లు తప్పించి మరెక్కడా గోడలకు పోస్టర్లు అతికించడం నిషేధించి ఆ మొత్తాన్ని, సైకిల్ రిక్షాద్వారా, ఎలెక్ట్రిక్ సంభాలకు తగిలించే బోర్డులను అంటించే పోస్టర్లకు వినియోగించడం సమంజసం. సైకిల్ రిక్షాల ప్రచారాన్ని మద్రాసులో పబ్లిసిటీ కంపెనీలు నిర్వహిస్తున్నాయి-మన రాష్ట్రంలో ఒక్క థియేటరు - ఒక్క రిక్షాను వుంచుకుంటే, త్రిటి ప్రాయంగా వుంటున్న పోస్టర్లకు వెచ్చించేదైనకాన్ని సైకిల్ రిక్షాలను వుపయోగించి - మంచి ప్రచారం చేసుకోవచ్చును.

ఫోర్ షీట్స్ పోస్టర్లను (నాలుగు షీట్ల పోస్టర్లు) కూడా గోడలకు అతికించడం జరుగుతూవుంది. దేవుడు మేలు చేస్తే ఇవికూడా - ఒక వారంరోజులు పాటు బ్రతుకుతున్నాయి! ఈ పోస్టర్లను పూర్తిగా గోడలకు అతికించడం మానేసి-కూడలి కేంద్రాలలోశాశ్వతంగా వుండేట్లు ఏదైనా చెక్కకు గాని మరొకటి ఆకర్షించుకోలేని, తమవని, నిర్దిష్టంగా నిరూపింపబడిన బోర్డు కతికించడం చేయాలి! ఇవన్నీ మన వారికి తెలియక కాదు తెలిసినా, బహుశా పోయినతనంతో కావచ్చు చేయలేకున్నారు. డోర్ పోస్టర్లు, యితర వాటి విషయం మరొకమారు తెలుసుకుందాం!

సినీపరిశ్రమ

డబ్బింగ్ చిత్ర కళాకారుల, సాంకేతిక నిపుణుల సంఘం

మహాకవి శ్రీ శ్రీ అధ్యక్షులుగా మద్రాసులో ఏర్పాటు

డబ్బింగ్ చిత్రాలపట్ల ముడిఫిలిం కమిటీ వైఖరిపై శ్రీ అనిశెట్టి నిశితవిమర్శ

దక్షిణ భారత ఫిలిం చేంబరులోని "ముడిఫిలిం ఎడ్వయిజరీ కమిటీ" వారు, డబ్బింగు చిత్రాలకు ఫిలిం సప్లయి చేయించ నిరాకరించటంతో, డబ్బింగు పరిశ్రమలో పి టెక్నిషియనులు కళాకారులు చేరి తమ సాధక బాధకాలను చర్చించుకోటానికి మహాకవి శ్రీ శ్రీ అధ్యక్షతను ఒక సంఘాన్ని స్థాపించుకున్నారు.

శ్రీశ్రీ అధ్యక్షతన మద్రాసులో ఇటీవల జరిగిన సభలో శ్రీ అనిశెట్టి గారు మాటాడుతూ ముడిఫిలిం ఎడ్వయిజరీ కమిటీలోని సభ్యులందరూ డబ్బింగు పరిశ్రమను మీద విముఖతతో ఉండటాన్ని విమర్శించారు. ఇతర దేశాల నుండి ఫిల్ములను దిగుమతి చేసుకోటానికి ఏర్పడిన చిక్కుల దృష్ట్యా సాధ్యమైనంత ఫిల్ము, క్రొత్తగా నిర్మించే చిత్రాలకే ఉపయోగించు కోవాలని నిర్మాతలు చూస్తున్నారని అన్నారు.

శ్రీ అనిశెట్టి ఇంకా ఇలా అన్నారు. "మన దేశంలో డబ్బింగు పరిశ్రమలో సాంకేతిక నైపుణ్యం చాలా అభివృద్ధి చెందింది నిజం చెప్పకోవాలంటే ఇతర దేశాలకన్న డబ్బింగు చిత్రాలకంటే కూడ బాగుంది. డబ్బింగు పరిశ్రమ చాల సమస్యలైన సాంకేతిక నిపుణులచే నిర్వహింపబడుతోంది.

అయినా ఒక ప్రశ్న అడుగుతాను. డబ్బింగు చిత్ర నిర్మాతలకు ముడి ఫిలిం నివ్వనటానికి ఎవ్వరికి హక్కున్నది? ఇస్తున్న ఫిల్ము కొరతకు తోడు అందరూ కొత్త చిత్రాలను నిర్మించటానికి ఆరంభిస్తే, డబ్బింగు చిత్రాలకే సప్లయి చెయ్యలేని పరి సరికొత్త చిత్రాలకుమాత్రం ఎలా సప్లయి చెయ్యగలుగుతారు?

ఇంత కాలంగా అడుగుకున్నా ముడి ఫిలిం కమిటీ అబద్ధాలు చెబుతోందే కాని ఇదమిత్థంగా తేల్చి చెప్పటం లేదు ఇలాంటి పరిస్థితుల్లో మనమంతా ఏకమై పోరే అక్రమ మార్గంలో పోతున్న ముడి ఫిల్ము కమిటీని దారికితీసుకు రాగల్గుతాం. మనమంతా ఫిల్మ్ ఛేంబరు సభ్యులమే కదా! ఇదిగో ఇదు అంటనానాటికి చెప్పగలరా?

కాబట్టి ఈ అవకతవకలన్నింటినీ అరికట్టాలంటే మనకు ఒక బలమైన సంఘం అవసరం - అందుకనే మనం ఈనాడు సమావేశమై "డబ్బింగు కళాకారుల, సాంకేతిక నిపుణులసంఘం" ఏర్పాటు చేసుకుంటున్నాము

తరువాత శ్రీయుతులు ముదుకుట్ల, రంగారావు, రామరాజు, వసంత కుమారిరెడ్డి, సంతానం ఇంటూరి, కాటూరి మోహన్, జగన్నాథ్ మొదలైనవారు ఉద్యోగించారు. ఈ దిగువ సభ్యులతో ఒక తాత్కాలిక కమిటీని ఎన్నుకున్నారు.

అధ్యక్షులు: శ్రీ శ్రీ కార్యదర్శి, కోశాధికారి: శ్రీ అనిశెట్టి, సంయుక్త కార్యదర్శులు: శ్రీయుతులు చుండ్రు, మూర్తిగార్లు, మరొక పదముగ్గురు సభ్యులు.

"ఎదురీత"

సంక్రాంతిపండుగకల్లా ఎం. ఎ. వి. వారి "ఎదురీత" చిత్రం విడుదల అవుతుంది ప్రముఖ తుదిమెరుగులు దిద్దబడుతూన్న ఈ చిత్రానికి కృష్ణకుమారి, గిరిజ, శారద, శాంతారావు, కేలంగి, రమణారెడ్డి, పద్మనాభం మున్నగువారు నటించారు పద్మ అనే క్రొత్తనటికూడా యిందులో మనకు పరిచయమవుతుంది. సంభాషణలు: ఆత్రేయ, పాటలు: ఆత్రేయ, ఆరుద్ర, సంగీతం: సుప్రసిద్ధ దేవన్, [illegible] బి.ఎస్. నారాయణ తిమిళం [illegible] మొదలగు 'ఘణ[illegible] యిలెకు 'ఎదురీత' అనుసరణ. విడుదల రాజశ్రీ.



జయంతి ప్రొడక్షన్స్‌వారి 'శ్రీకృష్ణార్జున యుద్ధం'లో అర్జునుడుగా నాగేశ్వరరావు, సుభద్రగా సరోజాదేవి

మన్న సంగతి, వారితోపాటు మనం కూడా వచ్చిన ఫిల్ముని పంపకోటానికి అస్త్రాలమన్న సంగతి వారికి మరొక్కసారి గట్టిగా తెలియజేద్దాం. మనమంతా కొద్దిమంగి దయాదాక్షిణ్యాలపై ఆధారపడవలసిన అవసరం లేదని తెలియజేద్దాం

డబ్బింగు చిత్రాలు పనికిరావనే పెద్దలకు ప్రపంచంలో అన్ని భాషలలోనూ డబ్బింగు పరిశ్రమ ఒక కళగా ఎలా అభివృద్ధి పొందుతోందో తెలుసుకోవలసిందిగా కోరుతున్నాను.

డబ్బింగు చిత్రాలను నిమ్మించే నిర్మాతలు, ఒక భాషలో తయారయిన కథనే తీసుకొని కొత్త చిత్రంగాల నిర్మించవలసిన అవసరమేమున్నదని అడుగుతున్నాను. దానికంటే బాగా నిర్మించగలమన్న గ్యారంటీ ఏమిటనికూడ అడుగుతున్నాను ఇలా చేయడంవలన అనవసరంగా ఎంతో ఫిల్ము ను వ్యర్థం చేసినట్లే గదా! ఆదేగాక మననిర్మాతలు-వారికి ఇచ్చిన ఫిల్ము కాక - అదనంగా విడుదలచేస్తున్నారే! ఆ ఫిల్ము ఎక్కడి నుండి వస్తుందనేదే చెప్పగలరా?

తమిళనాడు ఆంధ్ర దేశాలలో ఇలా జరగకుండా నివారించటానికి ఈ సంఘం ఎంతగానో కృషిచేస్తుంది. ఈ సంఘం ఏడాదికి రెండుసార్లు సమావేశమవుతుంది.

కళాప్రపూర్ణా థియేటర్సువారి 'ఇరుగు పొరుగు'లో కృష్ణకుమారి రామారావు

భారతప్రభుత్వంచే చలన చిత్ర సంప్రతింపుల సంఘ నియామకం:

తెలుగునటులు శ్రీ వి. నాగయ్యగారికి స్థానం

ప్రభుత్వానికి, ఫిలిం పరిశ్రమకూ మధ్య మరింత సన్నిహిత సంబంధాలను నెలకొల్పేందుకుగాను భారతప్రభుత్వం చలనచిత్ర సంప్రతింపుల సంఘాన్ని నియమించిందని కేంద్ర సమాచార రేడియో మంత్రిత్వశాఖ డిసెంబరు 2వ తేదీన న్యూఢిల్లీ నుండి పత్రికా ప్రకటనలో తెలియజేసింది చలనచిత్ర పరిశ్రమ, దాని భాగ అభివృద్ధికి సంబంధించిన విషయాలపైయీ సంఘం ప్రభుత్వానికి సలహాలిస్తుంది. దేశంలో వివిధ ఫిలిం పారితోషిక సంఘాలతో సంప్రతించిన అనంతరం యీ సంఘ నియామకం జరిగిందనికూడా ఆ ప్రకటనలో వుంది.

కేంద్ర సమాచార, రేడియో శాఖా మంత్రి యీ సంఘానికి అధ్యక్షుడు. ఆ మంత్రిత్వశాఖ ఉపమంత్రి దీని ఉపాధ్యక్షుడు. ఫిలిం పరిశ్రమతో సంబంధం కలిగి అయిదుగురు ప్రముఖ వ్యక్తులూ, ఫిలిం పరిశ్రమలోనూ వివిధ విభాగాలకు చెందిన దాదాపు 15 మంది ప్రతినిధులూ యీ సంఘంలో సభ్యులుగా వుంటారు ఈ సంఘంలో క్రింద తెలిపిన సభ్యులుగా నియమించారు

భారత ఫిలిం ఛేంబర్ అధ్యక్షులు, భారత ఫిలిం నిర్మాతల సంఘాధ్యక్షులు, బొంబాయి, తూర్పు భారత ఫిలిం నిర్మాతల సంఘాధ్యక్షులు, కలకత్తా, దక్షిణ భారత ఫిలిం నిర్మాతల సంఘాధ్యక్షులు, మద్రాసు, శ్రీజె పి రూంగా, శ్రీసత్యజిత్ రాయ్, శ్రీ ఎస్ ఎస్. వాసన్, శ్రీ తారాచంద్ బర్జాత్యా, శ్రీ యస్ యల్. జలాన్, శ్రీ జగత్ నారాయణ్ శ్రీగులాతిదాస్, శ్రీ యస్. బాలచందర్ శ్రీ రాజేంద్రసింగ్ బేడీ, శ్రీమతి లీలా చిట్నీస్, శ్రీ వి నాగయ్య, శ్రీ గురుముఖ్ సింగ్ ముసాఫిర్, ఎమ్ పి, శ్రీమతి భారతి ఉదయభాను, ఎమ్. పి, శ్రీ ఎస్. ఎస్ మంజుందార్, శ్రీ జె సి. జైన్, శ్రీ కె పి. కైతాన్.

ఈ సంఘాధ్యక్షులకి యీ సంఘంలో అదనపు సభ్యులనునియమించే అధికారం, సంఘ సమావేశాలకు ప్రముఖ అధికారులను, అధికారులను ఆహ్వానించే అధికారం వుంది.

ఈ సంఘం సభ్యత్వ కాలపరిమితి రెండు సంవత్సరాలు. ఈ సంఘం ఏడాదికి రెండుసార్లు సమావేశమవుతుంది.

త్వరలో రానున్న 'ముగ్గురు మిత్రులు'

అంజలీదేవి, దేవిక, ఇ. వి. సరోజలు నాయికలుగా, జెమినీగణేశన్, ఎం ఆర్ రాధ, రమణారావులు నాయకులుగా జోసా మూవీస్‌వారు నిర్మిస్తున్న, 'ముగ్గురు మిత్రులు' చిత్రాన్ని ఆంధ్రలో ఎరకేశ్వరీ ఫిల్మ్సువారు త్వరలో విడుదల చేస్తున్నారు.

విజయగోపాల్ వారి "చిట్టతిమ్మరు"లో మాస్టర్ వెంకటరమణ

రక్తసంబంధం

(వెండితెర నవల)

రాజ్యలక్ష్మి ప్రొడక్షన్స్ వారి "రక్తసంబంధం" చిత్రానికి మాటలు వ్రాసిన శ్రీ ముళ్లపూడి వెంకటరమణ, ఈసినిమా నవలను కూడ సంక్షిప్తీకరించారు ప్రఖ్యాత చిత్రకారుడు బాపు, కళా చిత్రాలు ఈ నవలకు సమకూర్చారు. చలన చిత్రానికి సంబంధించిన చిత్రాలు 16 పూర్తిపేజీలలో ఉన్నాయి ముఖ చిత్రం బాలుగారుగులతో ఆకర్షణీయంగా వుంది. 188 పేజీల ఈ నవల వెల రూపాయి పోస్టేజి 20 నయాపైసలు.

ప్రతులకు: ప్రచురణకర్తలు మనుబుక్స్ - మొగల్రాజపురం, విజయవాడ-2.

భానుమతి నాయికగా అనురూపా చిత్రం

మధుర గాయిని భానుమతి నాయికగా అనురూపా పిక్చర్స్ అనే క్రొత్త సంస్థవారు, తాము నిర్మిస్తున్న మొదటిచిత్రం ప్రారంభోత్సవాన్ని నవంబరు 14న జరిపించారు. ఆనందభైరవిలో భానుమతిపాడిన ఒక పాటను (మల్లాది రచన) అనురాధలు స్టూడియోలో రికార్డు చేశారు. ఇందులో యింకా గుమ్మడి, రేలంగి, హరనాథ్, రమణారెడ్డి, ఎస్ జానకి, జి. కమలక్ష్మి, గిరిజ మొదలగువారుంటారు. సంగీతం: పెండ్యాల, దర్శకత్వం: కామినీడు, సంభాషణలు: ఆత్రేయ, పాటలు: ముల్లాది.

చకాచకా సాగుతున్న 'పీటలమీది పెళ్ళి'

జగ్గయ్య, జానకి, గుమ్మడి, రమణారెడ్డి, పి. యస్ ఆర్., కృష్ణకుమారి, చలం, రమణమూర్తి మున్నగువారు నటిస్తున్న శ్రీ ఘంటసాల కృష్ణమూర్తి గారి నిర్మాణం "పీటలమీది పెళ్ళి" షూటింగ్ 'ఫిలిమ్ సెంటర్'లో వేగంగా సాగుతున్నది.

ఫిలిమ్ భారతివారు నందా, సుశీల్ దత్ లు ప్రధానభూమికలు నిర్వహిస్తున్న 'సత్తికి' చిత్రం నిర్మిస్తున్నారు. దర్శకత్వాన్ని నితిన్ బోస్ నిర్వహిస్తున్నారు.

'నిజాయతీ'

"శ్రీజ"

'చూశారు గదూ'

'ఊఁ'

ఎలాగుంది?

'బాగానేవుంది కాని...'

'ఆగిపోయారేం!'

చూపులో ఏదో చెప్పలేని భావం కన్పిస్తూంది. అదే నాకు నచ్చలేదు తన అభిప్రాయం వ్యక్తంచేశాను హరనాథ్ గారు. నేను చూపించిన యువతిమీద ఆమె అందంగా వుంటుంది దాన్ని కాదనలేదు. ఆయన ఎలాగంటారు. సగుమోము, అద్దంలా మనుపుగా ఉన్న బుగ్గలు, నవ్వుతో సొట్టలు పడితే ఎంత బాగుంటుంది. అటువంటిదాన్ని బాగా లేదని ఎలాగంటారు. ఆమెను గొప్ప ఆర్టిస్ట్. ఏరంగులో ఏరంగు కలిపితే ఎంత అందంగా తయారవుతుందో తెలిసినవారు. అటువంటివారు పాలు, తేనె కలిపితే పచ్చే రంగుతో ఉన్న ఆ స్త్రీని బాగాలేదని ఎలాగంటారు? అవలేదు ఈ స్టాటిక్స్‌లో ఎక్స్‌ప్రెస్. అందుకనే రూము బాగాలేదనలేను. బాగానే వుంది' అన్నాను కాని ఆయనకు ఆమె చూపులో ఏదోచెప్పలేని భావం స్ఫురిస్తూందట నిజమే పదుపు వృత్తిఅలవాటయినప్పుడు కళ్ళలోకాదు, చిలిపితనం జోడించకపోతే పనేదెవరండి ఆమెదగ్గరకు? ఇదే మాట వారికి చెప్పాను

'పదుపుత్తా? నిజం?'

'నిజం' అక్షరాల నిజం!

చాలా బాగుంది అంతా అందంగా వున్న పిల్ల ఎవరమ్మాయోనమనుకొన్నాను. పదుపుత్తా!

చాలా ఆశ్చర్యంగా అడిగారు హరనాథ్ గారు. ఆయన స్వరహాగా అందంగా వుంటారు. అందాన్ని ఏరూపంలో చూచినా సంతోషించే వ్యక్తి. కాని ఇవాళ అంతా అందమైన యువతి పదుపుత్తె అంటే ఆయనకు బాధ కలిగింది. ఆయన స్వభావం ఎలాంటిదంటే ఒకసారి సినీమాకు వెళ్ళాం, అందులో నాయికి సినీమా రంగంలోకి క్రొత్తగా ప్రవేశించింది. హరనాథ్‌గారు చిత్రం అయిపోయాక అన్నారు. 'అంతఅందంగా వున్న అమ్మాయి సినీమాల్లోచేరటంకాకు నచ్చలేదండీ! యింగా ఎవరినైనా వివాహం చేసికొని సుఖంగా జీవితం వెళ్ళదీయక అలాంటి పనుల్లోకి పోవటం.." అలాగయితే సినీమా యిండస్ట్రీనేమయిపోవాలండీ? అన్నాను అవునుకోండి అన్నారాయన. అలాంటివారు ఆమె పదుపుత్తె అంటే బాధపడటం సహజమే వారిదృష్టిలో సంఘంలో భార్యాభర్తలుగా వుంటూ, సుఖంగా కాపురం చేసేవారికి స్థానమయుంటుంది. వాళ్ళను గౌరవిస్తారు .. పదుపుత్తె అంటే హీనంగా చూస్తారు . హీనంగా చూడటం కూడా కాదు.. వారిమీద జాలి.

ఇవాళ-ఆగస్టు పదిహేనవ తారీఖున-ఆ అమ్మాయిని చూపిస్తే వారికి బాధ కల్గింది.

హరనాథ్ గారు పదువుళ్ళారు... అయినా [illegible] విషయాలు తెలియవు. పదుపుత్తెలుగా ఎందుకు మారారు? అని ప్రశ్న వారినోటంట విని ఆశ్చర్యపడ్డాను. 'బహుశా వారి నెవ్వరూ వివాహం చేసికోవడం వల్లనను కొంటాను' అన్నారాయన మళ్ళీ.

'మీకు తెలియదేమోగాని వారి వివాహాన్ని అంగీకరించరు. అసలు వారికి వివాహప్రసక్తిలేదు వారు వివాహం చేసికొనేది ఎందుకూ పనికిరాని దౌర్భాగ్యుణ్ణి . . వాళ్ళు వారి దారికి అడ్డంరాకు సరిగదా తాగుడుబాబుగా తయారై తమ భార్యల పక్కలకు పురుషుణ్ణి చేరుస్తారు.. వారు లోపల సరసల్లాపాలాడుకుంటే వీరు బయట బీడీ ముక్కలు కాల్చుకొంటూ కాపలా కాస్తారు.

హరనాథ్ గారికి ఆశ్చర్యం వేసింది.

'పోలీసులు!ప్రజాస్వామిక యుగంలో, ప్రజాప్రభుత్వంలో వారు చేసేపని చాలా తక్కువగా ఏ పనులను అరికట్టుటని ప్రభుత్వంవారు యిస్తుందో వాటిలో చాలా పనులు మనుహైన్యుగా చేసేదికూడా జాతివారే. సాధారణ పౌరులవరసలవారికి రక్షణ. వారిని అరెస్టు చేయటానికి కాదు వారిదగ్గరమామూళ్ళు వసూళ్ళుచేయటానికి. చివరలో తాము కూడా ఓ గ్లాసు త్రాగి వారితో పాటు దొర్లటానికి ఊరిలోనున్న వేశ్యా గృహాలన్నీ వారికి తెలుస్తాయి. వారిని అరెస్టుచేసి సక్రమమార్గంలో పెట్టటానికి గాను భార్యతో దెబ్బలాడి వచ్చిన వాటి రాత్రి వారిలో ఒకరిని తమకోసం ఉపయోగించుకోవటానికి. ఇవీ వీరు చేసే పనులు ."

ఆవేశంగా మాట్లాడుతున్నన్ను ఆపి 'వారిలో నిజాయతీపరు లుండరా'! అన్నాడు.

పదిమందిలో ఒక్క నిజాయతీ పరుడేం పనికొస్తాడు

నిజాయతీఅంటే నాకో సంగతి జ్ఞాపకమొచ్చింది.

ఆవేళ హోటల్లో గది తీసికోవాలనుకొచ్చింది.

రాత్రి పదవుతుందేమో నిద్రపట్టక దొర్లుతున్నాను. ప్రక్కగదిలో మాటలనుబట్టి అంతకుముందే ఎవరో పదుపుత్తెను తీసుకొని వచ్చాడని ఊహించుకొన్నాను. వారి గోలలో నిద్రపట్టటంలేదు నాకు...

"చీర బాగుంది" ప్రక్కగదిలోంచి మాటలు విన్పించాయి. పదుపుత్తెను ఉత్సాహపరచటానికి, తనకి చీరలు సెలక్షన్ బాగా తెలుసన్న సంగతి ఆమెకి తెలియాలనో అన్నట్లున్నాడు.

ఆమె మాటలు వినిపించాయి. "మొన్న రాత్రి ఒకాయన తెచ్చాడు."

తను తీసికొనివచ్చిన చీరను చూపించినట్లున్నాడు.

"ఇది ఎలాగుంది?" అన్న ప్రశ్నకి ఆ వెనువెంట చాలా బాగుందన్న సమాధానం విన్పించాయి.

అతడు ఏదో చెప్పటం ప్రారంభించాడామెకు. తనకు ఎంత ఆస్తిపాస్తులుందో వివరంగా చెపుతున్నాడు. అన్నీ చెప్పి చివరిలో 'నువ్వు నాతో వచ్చేయరాదూ' అన్నాడు.

'తరువాత మాట్లాడుకొందాం ... ముందు. .' ఏదో అంటోంది ఆమె.

తరువాత ఏవో శబ్దాలు.

కాసేపు గాలి పీలుదామని ఆరుబైటికొచ్చాను. రెయిలింగ్‌మీద ఆనుకొని నించుంటే క్రొత్తగా కాన్సర్‌బిల్ గారి కొటేషన్ అయిన నా స్నేహితుడొకడు కన్పించాడు అతను కేవలం హైస్కూళ్లలో చదువుకొన్నాం. ఈ పూట కొచ్చాడు అతనే జ్ఞాపకం చేశాడాయనకి.

[illegible] ... [illegible]

[illegible] అతని మీ విధి కదండీ!' అని అతని మీద జాలి. [illegible] ఉన్నత భావనమన్నయింటర్ హైస్కూల్లుడిబేట్స్‌లో 'విధి' అనే టాపిక్‌మీద బాగా [illegible] దుకు ప్రైజుకూడా వచ్చిందట్రనికి!

ప్రక్కగదిలో వున్న అంట్ [illegible] వచ్చి, అయితే ఈ ప్రక్కగదిలోవారిని అరెస్టుచేస్తారా? అన్నాను.

'తప్పకుండా!' అని వివరాలడిగాడు.

నేనే విధంగా వారిని అనుమానించాల్సివచ్చిందీ సవరణంగా చెప్పాను.

అతను వెళ్ళి తలుపు తట్టాడు.

నేను గదిలోకి పోయాను, మాటలు వినాలని.

నా గదికీ, ప్రక్కగదికీ చెప్పుతాత్రమే పార్టిషన్ గా వుండటం అవతలి గదిలో మాటలుబాగా స్పష్టంగా వినిపిస్తాయి

నా పోలీసు మిత్రుడి మాటలు విన్నాయి.

'మీ దేవూరు'

అతను చెప్పాడు '...గూడెం'

'ఏ దేవూరు?

నాకు బాధకలిగింది. మగ [illegible]

(మిగతా 4వ పేజీలో)

అఖిలభారత ఛార్టర్డు ఎకౌంటెంట్స్ ఇన్‌స్టిట్యూట్ అధ్యక్షులు శ్రీ పర్వతనేని బ్రహ్మయ్యగారి గౌరవార్థం నవయుగ ఫిలింస్‌వారు నే 12-62 వ తేదీ సాయంత్రం ఆంధ్ర ఫిలిం ఛాంబర్ భవనంలో ఏర్పాటు చేయబడ్డ టీవిందు సందర్భంలో శ్రీ బ్రహ్మయ్యగారు తమకుచేసిన సన్మానానికి కృతజ్ఞత తెలియజేస్తున్న దృశ్యం.

జ్యోతిశ్రీ

మొత్తం జనాభాను లెక్కించితే వచ్చే అక్షరాస్యులతో దినపత్రికల సర్క్యులేషన్ పోలిస్తే సంబంధమే వుండదు ఎంతో మంది అక్షరాస్యులుగా వున్నా దినపత్రికల ముఖం చూడనివారున్నారు! మనం నిర్మొహమాటంగా అంటాం తెల్పుకోవాలంటే మనకున్న దినపత్రికల ద్వారా జరిగే ప్రచారం అయిదు లక్షలకు పైబడి మించనపుడు, ఒక్కో దినమే పదిలక్షలమంది ప్రేక్షకులుగావుండే మన రాష్ట్రంలో దినపత్రికలలోవేసే అడ్వర్ టైజ్ మెంట్ల ప్రభావం ఎంత పరిమితమై వుంటుందో వూహించుకోగలం. నిర్మాత, ఒక నిర్దిష్టమైన వ్యాపార దృష్టితో ఏలా ఆలోచిస్తాడో-మనకు మీముందుంచుతున్నాను. అయితే ఒక విషయం-సినీమా పరిభాషలో చెప్పాలంటే ప్రేక్షకులలమూడుర కాలు! క్లాసు (చదువుకున్నవారు, రేస్ మేధావులు) 2 మిడిల్ క్లాస్ ప్రేక్షకులు, 3 మాస్ (జనసామాన్యం) దినపత్రికల్లో వేసే అడ్వర్ టైజ్ మెంట్లు మొదటి రెండు తరగతుల ప్రేక్షకులను వారి కుటుంబ సమేతంగా కదిలించుతాయి! కాని 'మాస్' (జనసామాన్యం) ప్రేక్షకులను మాత్రం అంతగా కదిలించలేవు

వాల్ పోస్టర్లు, డోర్ పోస్టర్లు మైక్స్‌లో జరిపే ప్రచారం - 'మాస్' (జన సామాన్యం) ప్రేక్షకులను ఆకర్షిస్తాయి!

దిన పత్రికలలో-వార, పక్ష, మాస పత్రికలను పోలి. పరిశీలిస్తే పదివేలు అమ్ముడుపోయే దినపత్రిక చేసి పెట్టే ప్రచారాన్ని రెండు వేలు మాత్రం అమ్ముడుపోయే మాసపత్రిక చేసిపెడుతుంది దినపత్రిక జీవిత కాలం పరిగ్గా 24 గంటలకు మించదు దినపత్రిక జీవిత కాలంతో, మాసపత్రికల జీవిత కాలాన్ని పోలి చూస్తే ఎంతో తేడా కన్పిస్తుంది మాసపత్రిక, మాసం పొడువునా ఒక్కముక్కలో చెప్పాలంటే నూటికి తొంభై మంది కొ

★ కార్మికవర్గ నైతిక, రాజకీయ కర్తవ్యాలు ★

(3 వ పేజీ తరువాయి)

పెట్టుబడిదారీవ్యవస్థను ఎదుర్కొంటున్నది సోషలిస్టువ్యవస్థఅని చెప్పి మూలీ భారం వహించడానికి వీలులేని ఘట్టం. భారతదేశంలోని పెట్టుబడిదారీ విధానం పెట్టుబడిదారీ విధానం మాత్రమే. అది విస్తరణవాది కాదు. సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తిగా అది ఉద్భవించింది. పైన చెప్పిన విధంగా దానిని వర్ణించడం కేవలం తప్పు.

చైనా కరపత్రం

1948 తర్వాతకూడా ఇండియా సామ్రాజ్యవాదుల గుప్పిట్లోనే వుందని మావోజెడాంగ్‌కి వారా కరపత్రంలో భారతదేశంలో విదేశీ పెట్టుబడు లేవిధంగా పెరిగాయో లెక్కలిచ్చాయి. అదితప్పు కరేమీ మాట్లు లేనట్లు! ఆవిధంగా అది నుంచి కరపత్రమే. నీ జాబ్దయందు నీవిశ్వాసాన్ని అది ఇనుపడింప చేస్తూంది. తమవాదం సరియైనదని నిరూపించుకోనేందుకు వారా కరపత్రం వ్రాశారు. కాని అది ఇదివరకే మన వాదమే సరియైనదని స్పష్టం అవుతుంది. వ్యతిరేకోదాహరణలతో ప్రబోధించాలంటారు చైనీయులు. ఆ కరపత్రం ఖచ్చితంగా అదేపని చేస్తూంది.

ఇదంతా మన కనవసరమనిపించవచ్చు. ఒక సిద్ధాంత ప్రాతిపదిక లేకపోతే మన తీర్మానంలో చెప్పేదానికి అర్థమేవుండదు. అది అతిజాతీయవాద సిద్ధాంతంకాదు. సామ్రాజ్యవాద వ్యతిరేక, అభివృద్ధికర జాతీయవాద సిద్ధాంతం మనది.

ఎ.ఐ.టి.యు.సి. శ్రామికవర్గ అంతర్జాతీయతను ప్రాతిపదికగా తీసుకొన్నా, ఏ మాటమీదో కూడా చేరని స్వతంత్రదేశం అనుసరించే అభివృద్ధికరమైన సామ్రాజ్యవాద వ్యతిరేక జాతీయతను శ్రామికవర్గ అంతర్జాతీయతతో సమన్వయపరుస్తుంది.

ప్రపంచ కార్మిక సమాఖ్య మనను శ్రామికవర్గ అంతర్జాతీయతకు కట్టుబడి వున్నామంటుంది. ఆ శ్రామికవర్గ అంతర్జాతీయతను ఎ.ఐ.టి.యు.సి. విస్మరిస్తే శ్రామికవర్గం దానినే విసర్జించ కమ్మం.

అందుచేత మన సిద్ధాంతాల పరిధిలోపలనే మనం స్పష్టమైన అభిప్రాయాలు కలిగివుండాలి. మనం ప్రదర్శిస్తున్నది అది జాతీయతా? అంతర్జాతీయతా? ఖచ్చితంగాని అభివృద్ధికరమైన జాతీయతతో పని చేస్తున్నామా?

మనం శ్రామికవర్గానికి అవకాశవాదాన్ని నేర్పుతోడడంలేదు. అవకాశవాద దృష్టితో ఆ పని చేయదలిస్తే, అసలు చేయకుండ్డనే నేను మొదటేచెప్పాను. అంతకంటే నిశ్చితంగా అది నుంచి కరపత్రమే. నీ జాబ్దయందు నీవిశ్వాసాన్ని అది ఇనుపడింపచేస్తూంది. తమవాదం సరియైనదని నిరూపించుకోనేందుకు వారా కరపత్రం వ్రాశారు. కాని అది ఇదివరకే మన వాదమే సరియైనదని స్పష్టం అవుతుంది. తప్పుగా వ్యాఖ్యానించడం తప్ప కేవలం కాదు.

జాతీయతనూ, అతిజాతీయతనూ వేరుచేయటానికి మీరు మన శ్రామికవర్గానికి, ప్రజలకూ వివరించాలి. సరియైన జాతీయత అంటే ఏమిటో, అది ఎటువంటి పరిస్థితులలో అంతర్జాతీయతతో సమన్వయిస్తుందో చెప్పాలి. మన జాతీయత అంతర్జాతీయతకు విరుద్ధమేమో వాదించాలి.

మనమీద పలుముఖాలుగా దాడి చేస్తున్నాయి. అభివృద్ధికి విరోధకులయిన విమర్శకులు మనం నిజమైన జాతీయవాదులమైతే అంతర్జాతీయతకు తిలాంజలి విచ్చేయాలంటున్నాయి. నువ్వు అంతర్జాతీయతా వాదివైతే స్వదేశానికా, దానిని బలపరిచేదానికో మన సమ్మేళనం అవుతావు. అందుచేత నువ్వు జాతీయతను గురించి చెప్పే మాటలు కట్టి పెడుతూ, ఎత్తుగడా - అని వారి వాదం. ప్రజల్ని మోసగించడానికి, కైత్యలో పడకుండా తప్పించుకోడానికి చెప్పేమాట మాత్రమే అంటున్నారు.

ఈ విషయమై మనం విస్పష్టమైన అభిప్రాయాలు కలిగివుండాలి. మనం అంతర్జాతీయతా వాదులం - యుద్ధం - శాంతి గురించీ, శాంతియుత సహజీవనం గురించీ, నూతనంగా విముక్తి పొందిన దేశాలను గురించీ, తటస్థతను గురించీ, మనకు నిర్దిష్టమయిన అభిప్రాయాలున్నాయి. ఈ దేశ కైఫీయత్తు చేస్తున్న విధంగా ఒక సోషలిస్టుదేశం ఏవిధంగా పిడివాదానికీ, ఒంటెత్తు ధోరణులకూ పాల్పడుతుందో, ప్రపంచశాంతికి ప్రమాదం సంఘటిల్లచేస్తుందో మనకు తెలుసు. ఏ దేశమైనా అటువంటి పనిచేస్తే మన అంతర్జాతీయత దానిని ఎత్తిచూపుతుంది.

జాతీయతను, అంతర్జాతీయతను గురించి సమన్వయ పూర్వకమయిన పరిజ్ఞానం లేకపోతే మనం గంద్రగోళంలో పడిపోతాం శ్రామికవర్గాన్ని గంగలో దింపుతాము. అవి రెండూ పరస్పర విరుద్ధ భావనలమకున్నక్షణంలో మన కరచరణాలు బంధింపబడినట్లే. మనం కేవలం అవకాశవాదులంగా తయారవుతాం.

క్రేడ్ యూనియనిజమనియెడ్డ దృక్పథమూ, దేశ ఒక రాజకీయపార్టీ దృక్పథమూ యిది మన మీద ప్రక్షేపించబడ్డయి. మన మీద ప్రక్షేపించబడ్డయి. అందుచేత సువ్వు జాతీయతను గురించి చెప్పే మాటలు కట్టి పెడుతూ, ఎత్తుగడా - అని వారి వాదం. ప్రజల్ని మోసగించడానికి, కైత్యలో పడకుండా తప్పించుకోడానికి చెప్పేమాట మాత్రమే అంటున్నారు.

ఈ విషయమై మనం విస్పష్టమైన అభిప్రాయాలు కలిగివుండాలి. మనం అంతర్జాతీయతా వాదులం - యుద్ధం - శాంతి గురించీ, శాంతియుత సహజీవనం గురించీ, నూతనంగా విముక్తి పొందిన దేశాలను గురించీ, తటస్థతను గురించీ, మనకు నిర్దిష్టమయిన అభిప్రాయాలున్నాయి. ఈ దేశ కైఫీయత్తు చేస్తున్న విధంగా ఒక సోషలిస్టుదేశం ఏవిధంగా పిడివాదానికీ, ఒంటెత్తు ధోరణులకూ పాల్పడుతుందో, ప్రపంచశాంతికి ప్రమాదం సంఘటిల్లచేస్తుందో మనకు తెలుసు. ఏ దేశమైనా అటువంటి పనిచేస్తే మన అంతర్జాతీయత దానిని ఎత్తిచూపుతుంది.

జాతీయతను, అంతర్జాతీయతను గురించి సమన్వయ పూర్వకమయిన పరిజ్ఞానం లేకపోతే మనం గంద్రగోళంలో పడిపోతాం శ్రామికవర్గాన్ని గంగలో దింపుతాము. అవి రెండూ పరస్పర విరుద్ధ భావనలమకున్నక్షణంలో మన కరచరణాలు బంధింపబడినట్లే. మనం కేవలం అవకాశవాదులంగా తయారవుతాం.

క్రేడ్ యూనియనిజమనియెడ్డ దృక్పథమూ, దేశ ఒక రాజకీయపార్టీ దృక్పథమూ యిది